నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం | సెప్టెంబర్ 05,2024 | www.navatelangana.com

వడ్డెర గూడెంను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ -మునుగోడు



మండలంలోని రావిగుడం గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెంలో సీసీరోడ్లు వేయాలని, డ్రెయినేజీ నిర్మించాలని ఆ గూడెం వాసులు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంపంగి చిరంజీవి , రాపోలు పాల్లయ్య , సంపంగి కోటి , రాపోలు నరేష్ ,రాపోలు లింగయ్య, రాజు , సంపంగి సంబయ్య, రాపోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

దాసరి బాబు మల్లేష్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రిసెర్చ్, నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహించిన ఎర్త్ సైన్సెస్ విభాగంలో నల్లగొండ జిల్లా చర్లపల్లి గ్రామానికి చెందిన దాసరి బాబు మల్లేష్ డాక్టరేట్ పొందారు. ఈ డాక్టరేట్ ను ఈ నెల 2న అందజేశారు.డాక్టర్ ఏ. కేశవ్ కృష్ణ పర్యవేక్షణలో, దాసరి బాబు మల్లేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని చమురు, సహజ వాయువు, తవ్వక స్థలాలలో పర్యావరణ భౌగోళిక అధ్యయనాలు అనే అంశంపై పరిశోధనను పూర్తిచేశారు. ఈ పరిశోధన ప్రజల ఆరోగ్యం కాపాడటానికి, భద్రమైన జల సరఫరా కోసం, కాలుష్య నియంత్రణ, క్రియాశీల జల నిర్వహణ, దీర్ఘకాలిక పర్యవేక్షణ అవసరాన్ని సూచిస్తుందని మల్లేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి మహిళకూ రూ.2500 ఇవ్వాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ- క్లాక్‌టవర్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకూ రూ.2500 ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు.స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో బుధవారం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పొలబోయిన వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీని అమలు చేయడాన్ని స్వాగతిస్తూనే ఆ పథకంలో భాగమైన ప్రతి మహిళకూ రూ.2500 నగదును అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. వేగవంతంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల విష జ్వరాలు వేగవంతంగా విస్తరిస్తున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి చికెన్ గునియా, డెంగ్యూ లాంటి వ్యాధులకు అన్ని ప్రయివేటు దవాఖానల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రయివేటు దవాఖానల్లో విష జ్వరాల పేరుతో విపరీతంగా దోపిడీ పెరిగిపోయిందని,అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో తీవ్రమైన బెడ్స్ కొరత ఉందన్నారు. విష జ్వరాలపై రోజురోజుకు సమీక్షా సమావేశాలు నిర్వహించి నివారణకు కృషి చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ లో కనీసం కూడా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి పట్టించుకోవడంలేదన్నారు. కనీస సౌకర్యాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.హాస్టల్స్ లో రోజువారీగా వైద్యులు పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ ,జిల్లా సహాయ కార్యదర్శులు కొండ అనురాధ, జిట్ట సరోజ , దైద జానకమ్మ ,చానబోయిన నాగమణి, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, కారంపొడి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజక వర్గంలోని మండలాలు, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో రెవెన్యూ ,పోలీస్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. కోర్టు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు తప్ప మిగతా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండల, గ్రామాల వారీగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమగ్ర సర్వే చేపట్టి పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు. తహసీల్దార్ సంతోష్ కిరణ్, కమిషనర్ భాస్కర్ రెడ్డి, సైదులు, శ్రీశైలం యాదవ్, కుక్కల గోవర్దన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముక్కమల్ల వెంకటయ్య,సతీష్ రెడ్డి, ప్రదీప్,గాజుల మురళి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం : ఎమ్మెల్యే

కల్యాణిలక్ష్మి పథకం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో 37 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మిషాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న 6గ్యారెంటీ పథకాలు పేదలకు మరింత సహాయం చేకూరుతుందన్నారు.రాబోయే రోజుల్లో పెద్దవాళ్లకు మరింత సహకారం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేద వాళ్లకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎల్లయ్య యాదవ్, కుక్కల గోవర్దన్ రెడ్డి, సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్యం రెడ్డి,సత్య నారాయణ, తదతరులు పాల్గొన్నారు.



బీసీ కులగణన చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-దేవరకొండ

బీసీ కుల గణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి, స్థానిక ఎన్నికలు జరపాలని బుధవారం తాటి కోల్ ఎక్స్ రోడ్డులో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ విషయంలో మభ్యపెట్టి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినప్పటికీ 9 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచివేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, కూరెళ్ళ కృష్ణ చారి,బీసీ మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, నల్గొండ జిల్లా బీఎస్పీ మహిళా అధ్యక్షురాలు కొండ లలిత, తూటుపల్లి శ్రీనివాసు, పగిళ్ల సాగర్, గౌరోజు బ్రహ్మాచారి, ఇరగదిండ్ల కృష్ణ, బొమ్మిడి వెంకటయ్య, కడ్తాల బాలస్వామి, గొడుగు సతీష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, కానుగుల మోహన్ బాబు, మీనాక్షి, ముత్తమ్మ, మహమ్మద్ ఫాతిమా, ఎరుకలి వెంకటమ్మ, వనం చంద్రకళ, ఉమా, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణంలోని అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎన్నికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర సందర్శించారు. మన ఊరు మనబడి నిధులతో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో 1100 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వీలైనంత త్వరలో అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో జరిగేటటువంటి పలు రకాల అభివృద్ధి పనులను చూసి అభినందించారు. ఆయన వెంట ఎంపీడీవో రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీవన్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

విషజ్వరాలను అరికట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- క్లాక్‌టవర్



కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా స్థానిక సంస్థలకు కొన్ని ప్రత్యేక నిధులు కేటాయించి, విషజ్వరాలను అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలతో గ్రామాలు, పట్టణాలు బురదమయంగా మారాయని తెలిపారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా స్థానిక సంస్థల వద్ద డబ్బులు లేవన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడి, కీళ్ల నొప్పులతో కాళ్లు, చేతులు కదలని స్థితికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల్లో దోమల మందులు పిచికారి చేసి, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మందులు అందుబాటులో ఉంచాలని కోరారు.

కేఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని పని చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన కల్లు రామచంద్ర రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని యువత పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో కేఆర్ 41వ వర్ధంతిని పురస్కరించుకొని కేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో ఆమె మాట్లాడుతూ నకిరేకల్ ప్రాంతంలో కేఆర్ సీపీఐ(ఎం) అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నాడు ఆయన చేసిన పోరాటాలే ఈనాడు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, కెఆర్ ట్రస్ట్ అధ్యక్షులు యానాలకృష్ణారెడ్డి, ట్రస్ట్ కార్యదర్శి బచ్చుపల్లి ప్రకాశరావు, పార్టీ సీనియర్ నాయకులు బహురోజు ఇందిర, చెన్న బోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, నరసింహారెడ్డి, సాకుంట్ల నరసింహ, కోడి మల్లయ్య, భృగు మహర్షి, లగి శెట్టి శ్రీను, ఏర్పుల తాజేశ్వర్, బండమీది ఎల్లయ్య, గురిజ స్వరూప, గింజల లక్ష్మి, పాలడుగు పరమేష్, ఆదిమల్ల సుధీర్, ఆది మల్ల శ్రీను పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల బిల్డింగ్ పనులను పూర్తి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



కస్తూరిబా గాంధీ బిల్డింగ్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి నాణ్యమైన విద్య, భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యన్ని కోరారు. వర్షాకాలంలోబాలికలు చదుకోవడానికి బిల్డింగ్ లేక ఇబ్బంది పడుతుండటం తెలుసుకొని సంబంధిత అధికారుల తో మాట్లాడారు.త్వరగా బిల్డింగ్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జాటావత్ రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండలు,నాసర్ రెడ్డి,మెండే సైదులు,రామావత్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్‌ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



ప్రజలు గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ. ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పట్టణంలో ఉన్న శాంతి సంఘ సభ్యులకు, గ్రామ మత పెద్దలకు ఏర్పాటు చేసినసమావేశంలో వారు మాట్లాడుతూ నిర్వాహకులు గణేశ్ మండపాల ఏర్పాటుకు అన్ని శాఖల అధికారుల అనుమతి తీసుకోవాలని, ప్రతి నిర్వకుడు అప్లికేషన్ చేసుకొని తమ పూర్తి వివరాలను పోలీస్ స్టేషన్లో తెలియపరచిన తర్వాతనే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమస్య తలెత్తితే వెంటనే 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ కులాల మత పెద్దలు వ్యాపారస్తులు,తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- సీఐ వెంకట్

నవతెలంగాణ- చండూరు



గ్రామాల్లో గణేశుని విగ్రహాలు ప్రతిష్ఠించే వారు తప్పనిసరిగా మండల పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని, పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ వెంకట్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పట్టణప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయవద్దన్నారు. డీజే లకు ఎలాంటి లకు అనుమతి లేదన్నారు. కేవలం మైక్ పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు.రాత్రి 10 గంట తర్వాత మైక్లు ఆపివేయాలని కోరారు. ఎలాంటి ప్రమాదకర సంఘటనలు , గొడవలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మర్రిగూడ

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కే.రంగారెడ్డి అన్నారు.బుధవారం మండల పోలీస్ స్టేషన్లలో గణేష్ మండప నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తప్పనిసరి అని,కరెంట్ కలెక్షన్ కోసం డిడి తీసుకోవాలన్నారు.మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేసి ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలిగించవద్దని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకు దారి ఉండేటట్టు చూడాలన్నారు.డీజే లకు అనుమతి లేదని అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.మండపాల వద్ద సీసీ కెమెరాలు బిగించుకుంటే మంచిదన్నారు.గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకొని పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది,ఆయా గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు ..
మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

నవతెలంగాణ-పెద్దవూర



హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన మోటార్‌సైకిల్ యాత్ర బుధవారం మండలకేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయు నాయకులు షేక్ బషీర్,రైతు సంఘం కత్తి శ్రీనివాస్ రెడ్డి ప్రజా నాట్య మండలి దుబ్బా చంద్రయ్య, డీఎఫ్ ఐ నాయకులు రామకృష్ణ స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ంరాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 9 నెలలు గడుస్తున్నా గాని హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదలచేయలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలలకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా విద్యార్థుల రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందన్నారు. విద్యార్థులు పడుతున్న సమస్యలను తెలుసుకొని పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగి ఎందుకు ఈ నెల 10న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో వేలాదిమంది విద్యార్థులతో నిరసన చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ కుర్ర సైదా, బుడిగవెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్ ,వీరన్న ,సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ , సంపత్ నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

అవస్థలు పడుతున్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు

తిరుమలగిరి సాగర్: సొంత భవనం లేక కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాడు శంకర్ లు అన్నారు బుధవారం ఆ సంఘం చేపట్టిన బైకు యాత్ర మూడవరోజు తిరుమలగిరి మండల కేంద్రానికి చేరుకుంది. యాత్రలో భాగంగా కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోకి ఎస్ఎఫ్ఐ బైక్ యాత్ర సభ్యులను అనుతించకపోవడంతో పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ అద్దె భవనం ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల నీటిమయంగా మారిందన్నారు. అద్దె భవనం క్లాస్ రూములు విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేక సెలవుల పేరుతో ఇంటికి పంపించారని తెలిపారు. ఇప్పటికైనా భవన నిర్మాణ పనులు పూర్తి చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్‌బేరర్స్ వెంకటేష్ , రమేష్ ,లక్ష్మణ్ ,రవీందర్, కావ్య జగదీష్,జగన్, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -మాడుగులపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలంలోని ఆగ మోతుక్కూర్,బొమ్మకల్, కల్వలపాలెం, తోపుచర్ల, గంద్రవానిగూడెం, కుక్కడం గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు గాను 12,79,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకాంత్‌నాయక్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత సబ్జెక్టును బోధించే కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ఎంపికయ్యారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం హర్షించదగ్గ విషయమని పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఆగిన రోడ్డు విస్తరణ..తేలిన కంకర

- ప్రమాదకరంగా మారిన నార్కట్‌పల్లి-అద్దంకి అనుసంధాన రహదారి
- వామ్మో అమ్మనబోలు చౌరస్తా
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలోని పాత జాతీయ రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పట్టణంలోని నార్కట్‌పల్లి-అద్దంకి అనుసంధాన రహదారి.. నార్కట్‌పల్లి -అమ్మనబోలు చౌరస్తాలు ప్రమాదకరంగా మారాయి. పాత రహదారిని విస్తరించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించి 16 నెలలు అయినా.. సగం మధ్యలో పనులు ఆపడంతో ఆ రహదారులు ప్రమాదకరంగా మారాయి. రహదారి విస్తరణలో భాగంగా ఆయా రోడ్లను ఎత్తు పెంచడం వల్ల నార్కట్‌పల్లి -అద్దంకి రహదారి కిందికి అయిపోయింది. అదే తరహాలో అమ్మనబోలు చౌరస్తాలో కూడా తాజాగా వేసిన రోడ్డు పైకి కావడం వల్ల అమ్మనబోలు నుంచి నార్కట్ పల్లి వైపు వస్తున్న వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి.

నార్కట్‌పల్లి పాత జాతీయ రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలతో నార్కట్‌పల్లి- నల్లగొండ రహదారి కంకర తేలి ప్రమాదకరంగా మారింది. కంకర రోడ్డుపై పరిచినట్టు ఉండటం వల్ల ద్విచక్ర వాహనదారులు, భారీ లోడుతో వెళ్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఒకవైపు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తున్నప్పటికీ ఆర్అండ్‌బి అధికారులు మాత్రం అటువైపు కూడా చూడటం లేదు.

అమ్మనబోలు చౌరస్తా..

నార్కట్‌పల్లి- మోత్కూర్ రహదారిని కలిపే అమ్మనబోలు చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి విస్తరణలో భాగంగా రోడ్డును మట్టితో ఎత్తు లేపడం వల్ల మోత్కూర్ రహదారి జారుడు బండలా మారింది. అమ్మనబోలు వైపు నుంచి నార్కట్‌పల్లికి వస్తున్న వాహనాలు నేరుగా వెళ్లి రోడ్డును ఢీకొంటున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాలపాలవుతున్నారు. వాహనాలు ధ్వంసమవుతున్నాయి. దీనికి తోడు వర్షాలు కురవడంతో నీటితో నిండిపోయి రోడ్డు ఎత్తుపల్లాలు అర్థంకాక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో స్థానిక ఆటో డ్రైవర్లు, స్థానికులు కలిసి తాత్కాలికంగా మట్టిని పోసి సరిచేసుకున్నారు. ఈ రోడ్డుకు సమీపాన వైన్ షాపులు ఉండటం వల్ల మద్యం మత్తులో వాహనదారులు ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు ,అధికారులు స్పందించి రోడ్డును పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానకిరాములు మృతి



నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని గుంజలూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారోజు జానకిరాములు (60) మృతి చెందారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత నెలలో ఇమాంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి జానకిరాములు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ ఎంపీ ఆకారపు సుదర్శన్ సహకారంతో తెలుగుదేశం పార్టీలో చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులుగా 20 సంవత్సరాల పాటు పని చేశారు. గుంజలూరు సర్పంచిగా పని చేశారు. రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన అంత్యక్రియలు సూర్యాపేటలోని శ్మశానవాటికలో నిర్వహించారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించి రైతులకు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరి, పత్తి, మిరప ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా రైతులు చాలా నిరుత్సాహంతో ఉన్నారని వెంటనే అధికారులు స్పందించి సర్వే చేయించి పంట నష్టపరిహారాన్ని ఇవ్వాలని అన్నారు. చాలా గ్రామాల్లో పేద ప్రజలు నిర్మించుకున్న మట్టి గోడలు గల ఇండ్లు కూలిపోవడం చేత నిరాశ్రయులు అయినారని వెంటనే పూర్తిగా ఇల్లు కూలిన వారికి ప్రభుత్వం ఇల్లు కట్టించాలని తాత్కాలిక నష్టపరిహారాన్ని కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధికారులు గ్రామాలలో పర్యటించి పరిశుభ్రత పై అవగాహన కల్పించి క్లోరినేషన్ ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామాలలో ఇప్పటికే నీటిమయం అయిపోయిన కారణంగా అంటువ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలపై దృష్టి పెట్టాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం దృష్టిలో పెట్టుకొని కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపించి నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.

తొగర్రాయి గ్రామస్తులకు.. తప్పని వరద తిప్పలు



- బ్రిడ్జీ కొట్టుకపోవడంతో తీవ్ర మంచినీటి ఎద్దడి
- వరద బీభత్సంతో నిరాశ్రయులైన రెండు కుటుంబాలు



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి వరద తాకిడితో గ్రామస్తులకు తిప్పలు తప్పడం లేదు. వరద తాకిడికి గ్రామం మధ్యలో ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోవడంతో కొత్త ఊరు, పాత ఊరు మధ్య రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి. దీంతో గ్రామంలో అధికారులు ట్యాంకర్ల ద్వారా కొత్త ఊరికి మాత్రం మంచి నీటి సౌకర్యం అందిస్తున్నారు. తొగర్రాయి గ్రామంలోని పాత ఊరుకు వాహనాలు రాకపోకలు లేకపోవడంతో మంచినీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వరద దాటికి రామిషెట్టి లింగారవ్వా, రామిషెట్టి ధనలక్ష్మి ఇల్లులు వాగులో కొట్టక పోయాయి. దీంతో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి దాపురించింది. గ్రామంలో వరదలో తడిచిన విలువైన పత్రాలను శైలజ అనే మహిళ ఆరబెడుతు.. దెబ్బతిన్న ఆ పత్రాల స్థానంలో కొత్త పత్రాలను ఇవ్వగలరనని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామంలోని పంటలు మొత్తం వచ్చిన వరద దాటికి కొట్టుకుని పోయాయి. అధికారులు కొత్త ఊరును మాత్రమే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. పాత ఊరికి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక వెళ్ళలేని పరిస్థితి దాపురించింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని బియ్యం తడిచిపోయి ముక్క వాసన వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలి పనులు చేసుకునేవారికి ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామంలో ఈ వరదల వలన అనేక రోగాలు ప్రబలే ప్రమాదం ఉంది అని అధికారులు గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్తులను కాపాడాలి అని కోరుకుంటున్నారు.

ఇల్లు మొత్తం వరదలో కొట్టుకుపోయింది: ధనలక్ష్మి (తొగర్రాయి గ్రామస్తురాలు)

ఇటీవల వచ్చిన వరదకు ఇల్లు మొత్తం కొట్టుకుపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిలో బీరువాలో ఉన్న నగదు మూడు తులాల బంగారం, 5 తులాల వెండి కొట్టుకుని పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.



బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

నాలుగు రోజులుగా కురిసిన వర్షాల వలన అనేక ఇండ్లు నేలమట్టమయ్యాయని బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు సత్వరమే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వర్షంవలన కూలిన ఇండ్లను పార్టీ ప్రతినిధులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా వర్షాలు రావడం వలన మోతె గ్రామంతో పాటూ పలు గ్రామాల్లో ఇండ్లు నేలమట్టమయ్యాయని పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు కూలిపోయి నాలుగు రోజులు గడుస్తున్నా అధికారులు గ్రామాల్లో పర్యటించకపోవడం విచారకరమన్నారు. ఇండ్లు కూలి నిరాశ్రయులు అయిన వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య గ్రామ శాఖ నాయకులు ఎల్లబోయిన రామ్మోహన్ ఎడమ పద్మ చర్లపల్లి యాదమ్మ పాల్గొన్నారు.

పెచ్చులూడిన మండల విద్యావనరుల కేంద్రం

- వర్షానికి చెమ్మగిల్లితున్న గోడలు
- కవర్ల నీడలో పనులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం(ఎంఆర్సి) పెచ్చులుడి శిథిలావస్థకు చేరింది. ఎన్నో ఏండ్ల కింద నిర్మించిన భవనం కావడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు భవనం స్లాబ్ పెచ్చులు ఊడి, ఇనుప కడ్డీలు వంగి కప్పు వంగిపోయింది. దీంతో భవనం కూలిపోయే ప్రమాదం ఉంది. అంతేకాక వర్షం కురిస్తే గదుల గోడలన్నీ చెమ్మగిల్లుతున్నాయి. మండల విద్యాధికారి కూర్చునే ప్రధాన గది ఆఫీసుకు సంబంధించిన సామాగ్రిని భద్రపరిచే గది వరండా గోడలు పూర్తిగా వర్షానికి నానిపోయి ఎప్పుడు భవనం కూలిపోతుందోనని భయభ్రాంతులతోనే కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆఫీసుకు సంబంధించిన కంప్యూటర్లపై కవర్లు కప్పి పైనుంచి నీటి చుక్కలు పడుతున్నా, కవర్ల నీడలో సిబ్బంది పని చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాన్ని పరిశీలించి నూతన భవనం మంజూరు చేయాలని ఉన్నాతాధికారులను, ప్రజా ప్రతినిధులను కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.



సీజ్ చేసిన మద్యాన్ని ధ్వంసం చేసిన పోలీసులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో బుధవారం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు 24 కేసులలో సీజ్ చేసిన 45మద్యం బాటిళ్లు, 87 బీర్ సిసాలను ధ్వసం చేశారు. వాటి మొత్తం విలువ రూ.71,700 ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి, స్థానిక ఎస్ఐ రవీందర్ పాల్గొన్నారు.

హరితహారం చెట్లు నరికివేత

నవతెలంగాణ-చివ్వెంల

హరితహారంలో భాగంగా మండలంలోని బండమీది చందుపట్ల వీధుల్లో నాటిన చెట్లలో రెండు చెట్లను మంగళవారం అదే గ్రామానికి చెందిన కొల్లు సైదులు అనే వ్యక్తి నరికి వేశాడని గ్రామస్తులు ఆరోపించారు. పోస్టు ఆఫీస్‌కు వచ్చే ఫించన్ దారులు కానుగ చెట్టు కిందనే కూర్చునేవారని, అలాంటి చెట్లను నరికివేయడం పట్ల సదరు వ్యక్తిని గ్రామస్తులు ప్రశ్నించగా.. దురుసుగా మాట్లాడారని, దాంతో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి మల్లయ్యకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దీనిపై స్పందించిన కార్యదర్శి అనుమతి లేకుండా చెట్లను నరకడం సబబు కాదని, ఈ ఘటనపై పైఅధికారులకు ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

గెస్ట్ లెక్చరర్లను తీసివేయడం సరికాదు

మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు

నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను తొలగించడం సరికాదని హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3,500 మందికి పైగా లెక్చరర్లు పనిచేస్తున్నారన్నారు. వీరంతా 10 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నారని, వారందరినీ ఆకస్మికంగా ప్రభుత్వం తొలగించటంతో వారి కుటుంబాలు వీధిపాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రభావం గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులపై పడుతుందన్నారు. మూడు నెలలుగా జీతాలు సరిగా ఇవ్వడం లేదని పెండింగ్ జీతాలు చెల్లించడంతోపాటు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

గత నాలుగు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షానికి పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అకాల భారీ వర్షానికి కుంటల, చెరువుల కట్టలకు గండిపడడంతో వరద పొలాలు, పత్తి చే ల మీది నుండి వెళ్లి ఇసుక మేటలు వేసి విపరీత నష్టాన్ని కలిగించాయని అన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులచే అంచనా వేయించి ఎకరాకి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు ఇండ్లు కూలిపోయిన ప్రజలకు తక్షణ సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మునగాల

పంటలు దెబ్బతిన్న కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలకు మండలంలోని అనేక గ్రామాలలో వేలాది ఎకరాలలో పత్తి మిర్చి వరి పంటలు దెబ్బ తిన్నాయని గుర్తుచేశారు. పంటలు పూత పిందె దశలో వున్నాయని చెప్పారు.భారీ వర్షాలు కురవడంతో పత్తి మిర్చి పంటల్లో పూత పిందెలు రాలిపోయి కౌ లు రైతులు తీవ్రంగా నష్టపోయా రని ఆవేదన వ్యక్తంచేశారు. వాగు ల కింద వరి నాట్లు కూడా మేట లు పెట్టాయని తెలిపారు. వెంటనే ప్రభుత్వం వ్యవసాయ అధికారు లు పంటలను క్షేత్ర స్థాయిలో పరి శీలించి కౌలు రైతులు ను ఆదుకో వాలని డిమాండ్ చేశారు.

తిరుపతయ్య మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు రేఖ తిరుపతయ్య అకాల మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొక్కిరేణి మాజీ సర్పంచ్ వక్కంతులో ప్రభాకర్‌రావు అన్నారు. బుధవారం తిరపయ్య భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అభివృద్ధికోసం నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తిరపయ్యకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో మృతుని కుమార్తె సుస్మిత తండ్రికి తలకొరివి పెట్టింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, పార్టీ గ్రామం శాఖ కార్యదర్శి డి.రవి.గ్రామ శాఖ నాయకులు డి సైదా, బ్రహ్మం, కోటయ్య యల్లావుల సైదులు, కోటయ్య గడ్డం సైదులు, కళింగ రాజు, చిన్న వెంకన్న, వీరయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- గణేష్ మట్టి విగ్రహాల పోస్టర్లలను విడుదల చేసిన కలెక్టర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణంపై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ బుదవారం విడుదల చేసి మాట్లాడారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతిలను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టిజిపిసిబి నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్, ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు టిజిపిసిబి సిద్ధమౌతుంది. మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణపై పాఠశాలలో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్‌లలో హోర్డింగ్‌లు మట్టి గణేష్‌ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతోంది. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చాచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ బి సంగీత పర్యావరణ శాఖ ఇంజనీర్, మృదుల సహాయక పర్యావరణ శాస్త్రవేత, డిపిఆర్ఓ రమేష్ కుమార్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



- బంధం వాగును పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలుగుపల్లి- కేశవాపురం గ్రామాల మధ్య ఉన్న బంధం వాగు గత మూడు రోజులుగా అలుగు పోస్తూ రాకపోకలు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే సామేలు పరిశీలించి మాట్లాడారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కేశవపురం వద్ద ఉన్న బంధం వాగు ఉధృతంగా ప్రవహించడంతో కేశవాపురం బోడబండ గ్రామాల ప్రజలకు ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ మేరకు వాగు అటువైపు ఉన్న కేశవాపురం ప్రజలకు అభివాదం చేస్తూ తాను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. ఒక రైతు తమకు వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో వర్షాకాలంలో వాగు ఉప్పొంగితే తమకు ఇతర గ్రామాలతో సంబంధం లేకుండా పోతున్నామని ఎమ్మెల్యే కాళ్లపై పడి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ నాయకులు బ్రిడ్జి నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం వహించారని, ఈ ప్రాంతంలో గతంలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే ఇసుక బుక్కారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేయలేదన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం తాను సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి కృషి చేస్తానని ప్రకటించారు. అనంతరం వెలుగుపల్లి గ్రామంలోని జంగాల కాలనీ గుండా ఎమ్మెల్యే వెళ్తుండగా కాలనీ ప్రజలు తాము రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సీసీ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం జాజిరెడ్డిగూడెం మండలంలోని ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో నిలిచి ఉన్న నీటిని పరిశీలించి అట్టి నీటిని తొలగించడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నీరు నిలువ ఉండకుండా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు,భూక్య మధు నాయక్,సైదులు, నవీన్ పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి
- సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వం వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంటు వ్యాధులు, విష జ్వరాలు నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. గత రెండు, మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించవలసిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులు మందులు, డాక్టర్ల, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటూ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామాలలో పారిశుధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పి.హెచ్.సి సెంటర్‌లలో 24 గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో, పీహెచ్‌సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూ వల్ల మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలు రోగాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే ఫీజులు, టెస్టుల పేరుతో ప్రజల నుండి విపరీతంగా డబ్బులు గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టి అక్రమాలకు పాల్పడుతున్న ఆస్పత్రులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నూతనకల్

ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ నూతన మండల శాఖ ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ తెలిపారు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఇరుగు సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు నాగయ్య అసోసియేట్ అధ్యక్షులుగా ధరావత్ శివయ్య, కార్యదర్శిగా ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షురాలుగా కోడి సమత, మహిళా కార్యదర్శిగా చిలకమ్మ లు ఎన్నికైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చింతరెడ్డి రామలింగారెడ్డి , తంగేళ్ల జితేందర్ రెడ్డి, బొల్లి కొండ కోటయ్య, శివ శంకర్, మహేశ్వర వెంకటయ్య గారికి, మేడిపల్లి శ్రీను వాసు చౌగాని వెంకన్న గుండ గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థితిగతులపై విద్యార్థుల అధ్యయనం



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఓరియంటల్ యూనివర్సిటీ మధ్యప్రదేశ్‌కి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీకోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పీఆర్ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె- గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేష్ తెలిపారు. సూర్యాపేట మండల పరిధిలోని కాసర బాధ గ్రామం నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యవసాయ విద్యార్థులు గ్రామపటం ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలు, వసతులు మరియు వ్యవసాయ నందు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని సదస్సులో వివరించారు. ఆకుల నరేష్ కెవి కె గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ మాట్లాడుతూ.. రైతులకు పంట మార్పిడి వలన జరిగే ఉపయోగాలు, భూసార పరీక్ష వలన జరిగే ప్రయోజనాలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం ఇతర పంట సాగు గురించి, రైతులకు వివరిస్తూ కెవికె గడ్డిపల్లి వారు రైతులకు అందిస్తున్న సేవలను గురించి వివరించారు. తదనంతరం పత్తి పంటలను సందర్శించి పత్తిని ఆశించే రసం పీల్చే పురుగులు, గులాబీ రంగు పురుగుల యాజమాన్యం మరియు ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న రవి వేణు సత్యం గురువయ్య వెంకట రాములు సైదులు శ్రీను సతీషు వెంకటేశ్వర్లు గోపాలు తదితరులు, వ్యవసాయ విద్యార్థులు వైష్ణవి, అనిత, సాత్విక, సాయి ప్రీతి, గాయత్రి, విజయ్ పాల్గొన్నారు.

ఎకరాకు రూ.20వేల నష్టపరిహారమివ్వాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టెపు సైదులు




నవతెలంగాణ మేళ్లచెరువు

మండలంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టెపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) బృందం స్థానిక ఎర్రగడ్డ తండా నుండి చౌటపల్లి వాగు వరకు పరిశీలించి మాట్లాడారు. మండలంలో వరి, పత్తి, మిర్చి, నష్టాన్ని అధికారులు పరిశీలించి నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని వారన్నారు. కౌలు రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి వేసిన పంట పూర్తిగా నష్టపోయిందని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సిపిఎం బృందానికి తెలియజేశారు. వారిని ఆదుకోవాలని కోరారు. మండలంలో రోడ్లు తెగిపోయి ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు వెంటనే రోడ్లను మరుమతులు చేపట్టాలని వారన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు టి స్వామి. గుండు సైదులు. పాలేల్లి వెంకటేశ్వర్లు. రాము. బి శీను. వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు

గ్రంథాలయాలు పిల్లలకు నేస్తాలు కావాలి

- ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు



నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రంథాలయాలు పిల్లల నేస్తాలు కావాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని కేఎల్ఆర్ ఏవెన్యూలో ఉన్న తేజ విద్యాలయ పాఠశాలలో నెలకొల్పిన నూతన గ్రంథాలయ ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించిరు. పాఠశాల 12000 పుస్తకాలతో నెలకొల్పిన నూతన గ్రంథాలయ గదిని తిలకించి తర్వాత విద్యార్థులు అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంన ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలు మాత్రమే కాకుండా సమాజాన్ని చదువేందుకు అవసరమైన గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, చరిత్ర, సంస్కృతి పుస్తకాలు, శాస్త్రవేత్తల మరియు శాస్త్ర విజ్ఞానం సంబంధించిన పుస్తకాలు, సాహిత్యం మరియు కథల పుస్తకాలు వంటి వివిధ రకాల పుస్తకాలను ప్రతి పాఠశాల ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు చదివేందుకు పాఠశాల సమయంలోనే వీలు కల్పించాలని కోరడం జరిగింది. ప్రపంచాన్ని గురించి తెలుసుకోవడానికి అతి దగ్గర దారి పుస్తకాలు మాత్రమేనని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ రావు, అకడమిక్ కో ఆర్డినేటర్ జోస్ సామ్యూల్ పాల్గొన్నారు.

వరద పరిస్థితిని పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-తిరుమలగిరి

వరద పరిస్థితిని అధికారులు పరిశీలిస్తున్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి పంట నష్టాన్ని, కూలిపోయిన ఇండ్లను పరిశీలిస్తూ నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు బుధవారం తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి చందలూరి నాగేశ్వరరావు మండల పరిధిలోని మాలిపురం గ్రామంలో అకాల వర్షాల వల్ల వరదలకు రైతులు నష్టపోయిన వరి మరియు పత్తిపంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఈఓ వెంకటరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీశైలంయాదవ్‌ను కలిసిన యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన బుగ్గ శ్రీశైలంయాదవ్‌ను బుధవారం మండల యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవసంఘం మండల అధ్యక్షులు కూకుట్ల ఈశ్వర్ యాదవ్, విద్యావంతుల ఐక్యవేదిక మండలఅధ్యక్షులు ఈటబోయిన బాలకృష్ణయాదవ్, బాల నర్సింహాయాదవ్, కృష్ణాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మదర్‌డెయిరీ డైరెక్టర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మారెడ్డి కొండల్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ రాష్ట్ర రైతు నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మదర్‌డెయిరీ కార్యాలయం వద్ద ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి మదర్‌డెయిరీ డైరెక్టర్ అభ్యర్థులుగా బీఆర్ఎస్ నుండి అభ్యర్థులు నామినేషన ప్రతులను ఎన్నికల అధికారులకు అందజేశారు. డైరెక్టర్ల అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన వారిలో లింగాల శ్రీకర్‌రెడ్డి, మారెడ్డి కొండల్‌రెడ్డి, సందిల భాస్కర్‌గౌడ్, దొంతిరి సోమిరెడ్డి, ఒగ్గుభిక్షపతి ఉన్నారు.



నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ, కాంగ్రెస్

- ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ప్రకటించాలి
- యాదాద్రిలో జరిగిన అవినీతిపై విచారణ కమిటీ వేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

దేశంలో బీజేపీప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం ఆ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ మూడవ మహాసభలు ఎస్‌కె.లతీఫ్ అధ్యక్షతన నిర్వహించారు.మహాసభ సందర్భంగా బండ్రెడ్డి ఈశ్వర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల మెనిఫెస్టోలో బీజేపీ నిరుద్యోగ భృతి రూ.5వేలిస్తామని ప్రకటించి మళ్లీ దాని ఊసెత్తడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 3116 రూపాయల నిరుద్యోగ భృతి అందజేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.ఇప్పుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఊసెత్తడం లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే యువత, నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు వాగ్దాన భంగమైందన్నారు.బీజేపీ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండులక్షల ఉద్యోగుల భర్తీ చేస్తామని మోసం చేసిందన్నారు.నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వాలు కూలిపోయాయని, ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలుకాలేదని, ఏ పని అయినా ఒక నిర్దిష్ట గడువు నిర్ణయించి గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ 1.5 టిఎంసి అన్నారు. దానికి కొంత నిర్దిష్ట గడువు నిర్వహించి గడువులోగా పూర్తి చేయాలని, దశాబ్దాలుగా పనులు జరగడం వలన ప్రభుత్వం మీద వ్యతిరేకత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో యాదాద్రిలో జరిగిన అవినీతిపై విచారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి మేము పూర్తిగా మద్దతిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడ్య రాజు, నాయకులు ఎస్‌కె.షరీఫ్, నూకల అరుణ, పాలేపు సోమలింగం, బబ్బురి మహేశ్వరి, మౌలాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో మోత్కుపల్లి ఎల్లమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మరణించారు.వారి కుటుంబానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్‌కుమార్, భూపతి మహేష్, కార్యదర్శి భూపతి బాలకిషన్, తాళ్లపల్లి శ్రీకాంత్, మోత్కుపల్లి సోములు,భూపతి మహేందర్, దుర్గేష్ , నర్సింహులు, తాటికాయలసిద్ధులు, భూపతినాగరాజ్, ప్రవీణ్ కుమార్, భూపతి పెద్దబాబురావు, భానుచందర్, పరమేశ్వర్, సిద్ధులు, భూపతిరాజు, తాళ్లపల్లి భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి నూతనంగా వచ్చిన సబ్‌ఇన్‌స్పెక్టర్ రజినికుమార్‌కు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద అఖిలపక్షకమిటీ తరపున స్వాగతం తెలుపుతూ శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు చెక్కవెంకటేష్, బాంబే రవి, ఎండి సలీం, నంద గంగేష్ తదితరులు పాల్గొన్నారు.



అనంతారం పల్లె దవాఖానలో పోషణ అభియాన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం బొల్లేపల్లి సెక్టార్ పరిధిలోని అనంతారం పల్లె దవాఖానలో బుధవారం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ సూపర్వైజర్ లక్ష్మి, పల్లె దవాఖాన డాక్టర్ మురళి,వసుధ,సురేష్,కుమార్, రమాదేవి,సరితా,ఇందిరా సంయుక్తంగా పోషణ అభియాన్ - పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు అంగన్వాడీకేంద్రంలో క్వాషియార్కర్ మరాస్మస్‌లోను కాకుండా తగినంత పౌష్టికాహారం అందించాలని తెలిపారు.ప్రతి పిల్లవాడు తన ఎత్తుకు తగిన బరువు ఉండాలన్నారు.అనారోగ్య సూచికలు ఉండకూడదన్నారు.'మహిళ సాధికారత'అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నిఖిత, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ మనీషా, ఆశా కార్యకర్తలు శోభారాణి, లింగలక్ష్మి, గర్భిణులు,బాలింతలు, స్వయంసహాయకసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువననగిరి మండలంలోని బొల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలో గల వడపర్తి ,బస్వాపురము ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లను వేర్వేరుగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం నిర్వహిస్తున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చిన్న పిల్లలకు,గర్భిణులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి పిల్లవాడు ఫుల్ ఇమ్యూనైజేషన్ అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఏ ఒక్క పిల్లవాడ్ని కూడా వదిలిపెట్టొద్దన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచన ,డాక్టర్ విజయదుర్గ, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్లు కృష్ణ ,కిరణ్, సునంద, మహమూనా, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల చివరి వరకు అంబేద్కర్ భవన్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు.బుధవారం భువనగిరి సింగన్న గూడెంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుంటున్న అంబేద్కర్ భవన్‌ను ఆయన పరిశీలించారు. రెండు ఫ్లోర్స్ తిరిగి పరిశీలించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ భవన్‌కు పక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలకు కలిపి డ్రయినేజీ సిస్టం ఏర్పాటు చేయాలని సూచించారు. తలుపులు, కిటికీలు, విద్యుత్ పనులు, బ్యూటిఫికేషన్ పనులతో పాటు డ్రయినేజీ సిస్టమ్, ఇంకా చిన్నచిన్న పనులు పూర్తి చేసి ఈనెల చివరి వరకు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఎగ్జికూటివ్ ఇంజనీరు వెంకటేశర్లును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గిరిధర్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీరు సుదర్శన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీరు ప్రసాద్, దళిత ఐక్య వేదిక ప్రతినిధులు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ప్రోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీరు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగారం అంజయ్య, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు, కౌన్సిలర్స్ రేణుకా ప్రదీప్, వీరపాక నర్సింహ పాల్గొన్నారు.

6న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామారం

సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 6న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి వెంకటేష్ కోరారు. మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం ముఖ్యమైన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనునిత్యం అధిక ధరలను కొనసాగిస్తూ నిరుపేదల కడుపు కొడుతుందన్నారు.వెంటనే ధరలను తగ్గించాలని కోరారు.ఈ సమావేశంలో బొమ్మరాపు నాగమణి, కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, రేపాక మీనయ్య, పల్లపు మల్లేష్, యాట మౌనిక, లక్ష్మీ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ నాయకులు ధీరవత్ రాజేష్‌నాయక్ అన్నారు. మండలంలోని గోవింద్ తండాలో మంగళవారం గ్రామ యువతకు వాలీబాల్ కిట్టు అందజేశారు. ధీరావత్ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ యువత క్రీడలతో శరీరక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు.గ్రామ యువకులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు రమేష్,రాజేష్, రవీందర్,లచ్చీరామ్, సురేష్,రమేశ్, సీతారాం, ప్రవీణ్, అనిల్, మునేష్ పాల్గొన్నారు.



అక్రమ దాబాలపై తనిఖీలు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో నలగొండ రోడ్డుకు, హైదరాబాదు రోడ్డుకు ఉన్న దాబాల పైన భువనగిరి ఎక్సైజ్, డీటీఎఫ్ టీంలు విస్తృతంగా సోదాలు నిర్వహించి అక్రమంగా దాబాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై, బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవిస్తున్న మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని మొత్తం నలుగురిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా అక్రమంగా మద్యాహ్నం నిర్వహించిన విక్రయించిన బహిరంగ ప్రదేశాలు మద్యం తాగిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.సోదాలు నిర్వహించిన వారిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాధాకిషన్, ఎక్సైజ్ ఎస్ఐ కే.గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో అనారోగ్యంతో ఆవనగంటి గోపాల్ (75)మృతి చెందడంతో భౌతికకాయాన్ని బుధవారం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తండ్రి ఎడ్ల సుదర్శన్‌రెడ్డి సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఎడ్ల మహేందర్‌రెడ్డి రూ.5వేల నగదును గోపాల్ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్టా మహేందర్‌రెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, ఆవన గంటి మల్లేష్, ఆమనగంటి భిక్షం, ఎడ్లకృష్ణారెడ్డి, మంగ శ్రీశైలం, బలికె నర్సింహ, ఈసం ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలో గాంధీనగర్ ఎస్సీ కాలనీలో మౌలికవసతులు కల్పించాలని కోరుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు బుధవారం కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మండల సురేష్, మెంట నరసింహ, కూరెళ్ళ అంజయ్య, సుంకిశాలఅనిల్, కూరెళ్ళ నవీన్ ఉన్నారు.



రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ రాష్ట్రంలో నెలరోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అనారోగ్యాల బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక డీవైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు కవిడె సురేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీసమావేశంలో వారు మాట్లాడారు.నెల రోజులుగా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, వంటి వాటితో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. ప్రతి ఇంటిలో ఒకరు ఏదో ఒక వ్యాధికి గుర య్యారని, ఇప్పటికీ అధికారిక లెక్కల ప్రకారం 2.93 లక్షల మంది వ్యాధుల బారిన పడ్డారని ప్రకటించిందన్నారు.కానీ లెక్కకు రాని వాటిని కలిపితే ఈ సంఖ్య రెట్టింపవుతుందన్నారు.డెంగ్యూ వ్యాధికి గురైన వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉందని తెలిపారు.ఇలాగే ఆలస్యం చేస్తే మరింత విజృంభిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో లేవన్నారు.అన్ని జిల్లాల్లో మెడికల్ క్యాంపులు, అవగాహనా సదస్సులు నిర్వహించాలని, సరిపడా వైద్యులను వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పలపల్లి బాలకృష్ణ, జిల్లా కమిటి సభ్యులు ఎండి సలీం, బండారు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

- సంచార వైద్య బృందాలను ఏర్పాటు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విషజ్వరాలను అరికట్టడానికి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి, సంచార వైద్య బృందాలను ఏర్పాటుచేసి మెడికల్ క్యాంపుల ద్వారా గ్రామాలలో ప్రజలకు వైద్యాన్ని అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిధిలోని జిల్లా వైద్యఆరోగ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోదకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో ఏ గ్రామాన్ని చూసిన ప్రజలు విషజ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విషజ్వరాలను, అంటువ్యాధులను నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఏ ఇంటింటిని చూసిన ఒకరో, ఇద్దరు ఏదో ఒక వ్యాధికి గురై ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పెద్దఎత్తున మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికున్‌గున్యా లాంటి రోగాలతో అన్ని వర్గాల ప్రజలు సతమతమవుతున్నారని వాపోయారు. ప్రభుత్వాస్పత్రులకు పోతే సరైన వైద్యం అందడం లేదని విమర్శించారు.అసలు డెంగ్యూ జ్వరాన్ని కనిపెట్టడానికి డెంగ్యూ కిట్లే లేవని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యం అందక ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే టెస్టులు, వైద్యం పేరుతో లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయన్నారు. వాటిని భరించలేక చాలామంది పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్‌ను, సిబ్బందిని నియమించాలని కోరారు.జిల్లా మొత్తం సమన్వయం చేయాల్సిన జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి రెగ్యులర్‌గా లేకపోవడందారుణమన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజలకు వస్తున్న విషజ్వరాలను ఏ విధంగా నివారించాలని ప్రశ్నించారు. దోమల నివారణకు గ్రామాల్లో మున్సిపాలిటీల్లో ఫాగింగ్ చేయించి ప్రతి కుటుంబానికి దోమలతెరలను పంపిణీ చేయాలన్నారు. డెంగ్యూ వల్ల చనిపోయిన కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఎప్పటికైనా ప్రజల ఆరోగ్య విషయంలో సరిగా స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, దొడ్డి భిక్షపతి, బొల్లెపల్లి కిషన్, మానే సాలయ్య, జిల్లా నాయకులు యాట బాలరాజు, వేముల ముత్తయ్య, తమ్మిడి శ్రీనివాస్, వడ్డేబోయిన దుర్గయ్య పాల్గొన్నారు.

తమకు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలో ట్రిబుల్‌ఆర్ రోడ్డులో భూములు, ప్లాట్లు కోల్పోతున్న బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మునుగోడులోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ట్రిబుల్‌ఆర్ రోడ్డులో భూములు, ప్లాట్లు కోల్పోతున్నామని బాధితులు ఆవేదనతో ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ట్రిబుల్‌ఆర్ రోడ్డు సర్వే పూర్తయితే ప్రభుత్వపరంగా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.ఎవరూ దిగులు చెందవద్దని, మీకు నేను భరోసాగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ, నాయకులు బత్తుల దాసు, ఉష్కాగుల రమేశ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, పాక చిరంజీవి, ఎంఎస్.గౌడ్, బాధితులు గుండెబోయిన వేణు, రంగయ్య, గాలయ్య, సత్యనారాయణ, జాల జంగయ్య, అంజయ్య, వెంకటేశ్, మైసయ్య, యాదయ్య, బస్వయ్య, నర్సింహ, రాములు, శ్రీకాంత్, మార్గం నర్సింహ, బుచ్చమ్మ, పార్వతమ్మ, చంద్రమ్మ, జయమ్మ, భార్గవి పాల్గొన్నారు.

ప్రభుత్వభూమిని పేదలకు పంపిణీచేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని 3వ వార్డులో ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి నిరుపేదలను గుర్తించి ప్లాట్లను పంపిణీచేయాలని కోరుతూ బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్ బండమీది మల్లేశ్, నాయకులు ఎర్రగోని లింగస్వామియాదవ్, కల్లెం దయాకర్‌రెడ్డి, బండమీది వెంకటేశ్, పర్నె ధర్మారెడ్డి, ఊదరి నర్సింహ, బండమీది ఎల్లయ్య, కొమ్ము లక్ష్మయ్య, జంపాల శ్రీశైలం ఉన్నారు.



ఎడతెరిపిలేని వర్షాలకు కూలిన ఇంటి గోడ

నవతెలంగాణ-రామన్నపేట

మూడు నాలుగు రోజులుగా ఎడతెరపిలిగా కుండా కురుస్తున్న వర్షాల వల్ల పాత ఇండ్లు వాన నీటికి నాని శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మండలంలోని నీర్నెముల గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నోముల లింగయ్య నాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లుకూడా కూలిపోయింది.కొంతకాలంగా లింగయ్య పక్షవాతంతో బాధపడుతున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం అది. ఇంటి గోడ కూలి పోవడంతో ఆ కుటుంబం నిరా శ్రయులుగా మారింది. 40 ఏండ్ల నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరుతున్నాయి.వాటి స్థానంలో కొత్తగా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని పేదలు కోరుకుంటున్నారు.



భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



రాగల నాలుగైదు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో క్షేత్ర స్థాయి అధికారుల వరకు అతి జాగ్రత్తగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన మున్సిపల్ కమీషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికార్లు, మండల పంచాయితీ అధికారులు, పంచాయితీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు, విద్యుత్ అధికారులతో ఆయన గూగుల్ జూమ్ మీటింగ్ ద్వారా వర్షాలు, వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 9 వ తేదీ వరకు అధికారులు, గ్రామ పంచాయతీ క్షేత్రస్థాయి సిబ్బంది వరకు 24/7 విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హైదరాబాదు నుండి వచ్చే మూసీ నది వరదల వలన రోడ్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, చెరువుల వద్దకు ఎవర్ని వెళ్లనివ్వవద్దని, పశువులు, జంతువులు కూడా వెళ్లకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదల పట్ల టైమ్ టూ టైమ్ సమీక్షిస్తూ జిల్లా యంత్రాగానికి నివేదికలు పంపాలన్నారు.అవసరమైన రిలీఫ్ క్యాంప్లు ఏర్పాటు చేయాలని, కఠినమైన ఈ సమయంలో ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. అవసరమైన జేసీబీ, ట్రాక్టర్స్, గజ ఈతగాళ్లు తదితర వనరులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాల వలన దోమలు ప్రబల కుండా, సీజనల్ వ్యాధుల నిర్మూలన పట్ల మున్సిపాలిటీలలో, గ్రామాలలో క్లోరినేషన్, బ్లీచింగ్, శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నీటి మట్టం పెరుగుతున్నందున మూసీ పరివాహక ప్రాంతంలో కాజ్వేలు, వాగులు, బ్రిడ్జిల రాకపోకలపై అప్రమత్తంగా ఉంటూ బారీకేడింగ్, డైవర్షన్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవర్ని అనుమతించొద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారికి కమ్యూనిటీ హాళ్లలో బస ఏర్పాటు చేసి, దుప్పట్లు, భోజనం, అవసరమైన మందులు అందించాలని సూచించారు. విద్యుత్ స్థంభాలు డ్యామేజీ అయిన చోట్ల వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాలు, వరదల వలన నష్టం వాటిల్లకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణతో పనులు నిర్వహించాలని తెలిపారు.



'దివీస్' సేవలు అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దివిస్ యజమాన్యం చౌటుప్పల్ మండలంలో విద్యార్థులకు అందిస్తున్న సేవలను ప్రధానోపాధ్యాయులు గిరిధర్‌ఎలిజబెత్ ప్రసంసించారు. నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాలలో మండల జిల్లా పరిషత్ పాఠశాలలకు దివిస్ యజమాన్యం సమకూర్చిన బ్యాగులు,పుస్తకాలను,వాటర్ బాటిళ్లను,శాండిల్స్ విద్యార్థిని విద్యార్థులకు గ్రామపంచాయతీ కార్యదర్శులు బ్రాహ్మణి,కిరణ్‌గౌడ్‌లు బుధవారం అందజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్‌లో మంచిగా చదివి యాజమాన్యాన్ని కృతజ్ఞతగా ఉండాలని గిరిధర్ ఎలిజబెత్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఎస్ఎంసీ కమిటీ చైర్మెన్ జయమ్మ,హెచ్ఎం అనిత, వెంకటిరెడ్డి, సీఎస్ఆర్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, ఎస్.సాయి కృష్ణ,పీఈటీ వి.బిక్కు నాయక్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలిగొండ నూతన ఎస్సైగా యుగంధర్‌గౌడ్

నవతెలంగాణ-వలిగొండ



వలిగొండ నూతన ఎస్సైగా యుగంధర్‌గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.పోచారం ఐటీ కారిడార్ నుండి వలిగొండకు బదిలీపై వచ్చారు.వలిగొండలో పనిచేసిన ఎస్సై మహేందర్‌లాల్ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

మండల అభివృద్ధి పనులపై సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యన్.శోభారాణి అధ్యక్షతన మండల అభివృద్ధిపనులపై మండల పరిషత్ ప్రత్యేక అధికారుల విధి విధానాలపై,15వ ఆర్థిక సంఘం నిధుల పర్యవేక్షణపై బుదవారం అవగాహన కల్పించారు.మండల అభివృద్ధి పనుల పురోగతి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి మహమ్మద్ భార్య ఇమాంబి అనారోగ్యంతో చనిపోగా, వారి కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంతు సహకారంగా ఆర్థిక సహాయం అందజేశానని, వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

వ్యవసాయ స్థితిగతులపై అధ్యయనం

నవతెలంగాణ-మునగాల

గ్రామీణ వ్యవసాయ స్థితిగతులపై లయోలా అకాడమీ విద్యార్థులు అధ్యయనం చేశారు. బుధవారం గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమీ సికింద్రాబాద్‌కు చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినులకు మాధవరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె గడ్డిపల్లి పోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేష్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను వివరించారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలిపారు. పండించే పంటల్లో అనేక మంది రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు. పంట మార్పిడి వలన జరిగే ఉపయోగాలు, భూసార పరీక్ష వలన జరిగే ప్రయోజనాలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు ఇతర పంట సాగు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు అరవింద్, సురేందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, వెంకటరమణ, నా గరాజు, సైదులు, వ్యవసాయ విద్యార్థులు వర్షిత, కోమలిక, ప్రణతి, పావని, అప్స పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలను గుర్తించి, వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి, ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు చిత్తలూరి వీరబాబు, జియాలుద్దీన్, శాగంరెడ్డి కోటిరెడ్డి, చింతిరాల రామారావు, గంధం మంగయ్య, చింతల కృష్ణ, రామాంజి, కాటెబోయిన పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితవాడకు సీసీరోడ్డు మోక్షమెప్పుడో..?

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని వెల్దేవి గ్రామనికి చెందిన దళితులు అసలే కొద్ది రోజుల కింద కురుస్తున్న భారీ వర్షాలకు ఏరులై పారుతున్న నీరు కాలు బయటకు వేయకుండా ఇంట్లోనే ఉంటున్నారు.వృద్ధులు, వికలాంగులు బయటకు ఎలా వెళ్లాలని ఆలోచిస్తుంటారు.ఈ దళితవాడకు సీసీరోడ్డు, ప్రభుత్వ పాఠశాల మొదటి బజార్ ఎస్సీ కాలనీలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ నిధుల కింద మంజూరైన సీసీరోడ్లు పోస్తానని వచ్చిన బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్(పార్టీలకు సంబంధం లేకుండా గ్రామసేవకుడిగా)మన బజారుకు పూర్తిస్థాయిలో సీసీరోడ్డు నిర్మాణం ఉన్నందున పూర్తిగా పోస్తాను కానీ సగం వరకు పోసి ఆపలేమని వచ్చిన అప్పటి గ్రామ సర్పంచ్‌ని పిల్లి శ్రీకళసుందర్‌ను సీసీరోడ్డు వేయొద్దంటూ వెనక్కు పంపిన సంగతి విధితమే.ప్రభుత్వ పాఠశాల నుండి మిషన్ భగీరథ



నీళ్ల అందించే ట్యాంక్ వరకు మెయిన్ ప్రభుత్వ బజారు ఉండెను కానీ కబ్జాకు గురైంది.ది.అందుకు అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సీసీరోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామ కాలనీవాసులు అధికారులకు తెలియజేయడం జరుగుతుంది.మూడేండ్ల నుండి కనీసం మట్టి కూడా పోయలేదని పరిస్థితి దీనికి కారణం బాట కబ్జాదారుడు రోడ్ల నాగరాజు తండ్రి వెంకటయ్య బజారుబాటను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు తెలిసింది.దీంతో చుట్టుపక్కల ఉన్న కొంతమంది కూడా బజారును కబ్జా చేసుకున్నట్టు సమాచారం.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న అప్పటి సర్పంచ్ ఇప్పుడు మాజీ సర్పంచ్ చొరవతో కొంతవరకు సీసీరోడ్లు నిర్మాణం చేపట్టారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు,పై అధికారులు,తహసీల్దార్ చొరవ తీసుకొని సర్వే చేసి పరిశీలించాలని,గవర్నమెంట్ లేఅవుట్ ప్రకారం బాటను సరిచేయాలని గ్రామస్తులు, కాల నీవాసులు, కోరుతున్నారు.

కొలనుపాక రోడ్, రైల్వే గేట్ మధ్య దారి దుస్థితి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్, పూర్వపు ఊరు, కొలను పాక రోడ్డు వైపు ఉన్న ప్రజల పట్టణంలోని మెయిన్ రోడ్డు వైపు వెళ్లాలంటే, (పాదచారులు మాత్రమే నడిచే రోడ్డు) ఇటీవల కురిసిన వర్షాలకు చిత్తడి చిత్తడిగా మారింది. ఈ రోడ్డు గుండా రైల్వే గేట్ వైపు వచ్చేవారు ద్విచక్ర వాహనాలతో నడుచుకుంటూ ప్రజలు రైల్వే గేట్ అవతల వైపుకు వెళ్లేవారు. వర్షం కారణంగా నడిచే పరిస్థితి సైతం లేకుండా పోయింది. పెన్షన్‌కి వెళ్లేవారు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు,పాడి రైతులు, నిత్యం రోజువారీగా సరుకులు కొనే ప్రజలు, వృద్ధులు, వివిధ గ్రామాలకు రైల్వే గేట్ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కి వెళ్లే ప్రయాణికులు నిత్యం వేల సంఖ్యలో ఈ దారి గుండా నడుచుకుంటూ వెళుతుంటారు.ఒక వైపు పక్కనే రైల్వే గేట్ అండర్ పాస్ పనులు నత్త నడకన సాగుతున్నాయి. మరోవైపు పాదచారులు వెళ్లే మట్టి రోడ్డు, అంతా బురద మాయమైంది. దారి గుండా వెళ్లే ప్రజలకు వేరే గత్యంతరం లేక పోచమ్మ గుడి, ఆరోబి మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది.

మెయిన్‌రోడ్డుకు వెళ్లాలంటే ఎటు తిరిగి చూసినా మూడు కిలోమీటర్లు వెళ్లాల్సిందే

ఆలేరు రైల్వే అండర్ పాస్ బిడ్జి వద్ద ప్రస్తుత పరిస్థితి ఎన్నికల అప్పుడు గెలవగానే కుర్చీ వేసుకుని అండర్‌పాస్ బిడ్జి పూర్తయ్యే వరకు కూర్చుని పని చేపిస్తా అన్నా ప్రజా ప్రతినిదుల జాడలేదని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.అండర్‌పాస్ బిడ్జి ఏమోగానీ కనీసం నడవడానికి కూడా బాట లేని పరిస్థితి ఇంకా ఎన్నాళ్లుఆలేరు పట్టణ ప్రజలకు దుస్థితి. ప్రజలచే ఎన్నికైన పాలకులకు మాత్రం ప్రజలకు ఏం జరిగినా సరే చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఓట్ల సమయంలో పాలకులు చెప్పే మాయమాటలు వినడం తప్ప, తాత్కాలిక వినోదాల కాలవాటు పడి, మా పార్టీ, మా పార్టీ అంటూ, వారి, వారి పార్టీల గోలలో పడి పరిస్థితులను అంచనా వేయకుండా, ఆలేరు పట్టణం సమస్యలకు నిలయంగా మారడానికి కారకులు అవుతున్నారని, పట్టణ అభివృద్ధిని ఆకాంక్షించే



యువత,విద్యావంతులు, విద్యార్థులు, వృద్ధులు, గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధికి పాటుపడిన, అభివృద్ధి చేసిన కొంత మంది రాజకీయ ప్రముఖులు ,ఎన్నిక కాబడిన నాయకులను, నిలదీయనంత కాలం గోసపడాల్సిందే మరి.

అంగన్వాడీకేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం సెక్టార్‌లోని నందనం - 1, నందనం నందనం -2, అనాజిపూర్ 1, 2 అంగన్వాడీకేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీకేంద్రాలను ఉదయం 9 గంటలకల్లా తెరిచి సాయంత్రం నాలుగు గంటల వరకు గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు సేవలు అందించాలన్నారు.అంగన్‌వాడీకేంద్రానికి సప్లై చేసిన ఆహార పదార్థాలు పాలు, గుడ్లు, పప్పు, బాలామృతం మొదలైనవి నాణ్యమైనవి మాత్రమే చెక్ చేసుకున్న తర్వాత బయోమెట్రిక్ వేసి సప్లయర్ నుండి తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు ఆహార పదార్థాలను పరిశీలించుకుని అందులో పాడైపోయినవి ఏవైనా ఉన్నట్లయితే పడవేయాలన్నారు. ఎక్స్పైరీ తేదీ దాటినవి ఉంటే పారవేసి శుభ్రంగా పోషకాహార నిల్వలను భద్రపరచుకోవాలని, ప్రతిరోజు ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వండిన పోషకాహారం కేంద్రంలోనే అందించాలన్నారు.



16వ తారీఖున ఆరు నెలల నుండి మూడేండ్లలోపు పిల్లలకు టేక్ హోమ్ రేషన్‌గా 16 గుడ్లు ఇచ్చేటప్పుడు చెక్ చేసుకుని ఇవ్వాలన్నారు. పంపిణీ చేసిన తర్వాత లబ్దిదారుల నుండి ఇచ్చిన పౌష్టికాహారం గుడ్ క్వాలిటీగా ఉన్నాయన్నారు. వారినుండి అక్నో లాడ్జిమెంట్ తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 1 వ తేది నుండి 30వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో మంచి ఆహారపు ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెరువును తలపిస్తున్న రోడ్లు... పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

వలిగొండ మండలంలోని ప్రధానక్షేత్రమైన మత్స్యగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టకు వెళ్లే అరూర్ టూ మత్స్యగిరిగుట్ట కాలనీ నుండి గుట్టపైకి వెళ్లే రోడ్డు గుంతలు పడి చెరువును తలపిస్తుంది.గుట్టకు వెళ్లి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మొత్తం కోతకు గురై గుంతల మయమైంది. ఆరూరు నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకరతేలడంతో ఈ రోడ్డు రాకపోకలు సరిగ్గా జరగడం లేదు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై వలిగొండ పంచాయతీ



రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్‌రెడ్డిని వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని, ఆ గ్రామ పంచాయతీ సెక్రెటరీతో మాట్లాడి, రోడ్డును పరిశీలించి, మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు.

వర్కాల సత్తయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



వర్కాల సత్తయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాస్కానిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్కాల సత్తయ్య (64) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బుధవారం సత్తయ్య భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ఆయన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్న మాట్లాడుతూ సత్తయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండలఅధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, గుర్రం వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్త పాటి సతీష్, కౌన్సిలర్లు, కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, పెద్దగోని వెంకన్న, గోపిడి వెంకట్ రెడ్డి, బొడ్డు సతీష్, కావాలి యాదగిరి, కురుపాటి సుదర్శన్, గోన హరినాథ రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రానికి చెందిన పిట్టల చిన్న తిమ్మ య్య,గ్యార యాదయ్య ఇటీవల అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు.సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వచ్చిన చెరో రూ.30వేల చెక్కులను బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధితులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నిలమ్మ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకట పేట బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పొనుగుంటి శేఖర్,కోడల అల్వాల్‌రెడ్డి, జానయ్య, గ్యారవెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-చింతపల్లి

మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి ఇచ్చినట్లయితే దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాలు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ యువజన నాయకులు, ముదిరాజ్ సంఘం యువజన మండల అధ్యక్షులు పోలమోని చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజుల సంక్షేమం కోసం , వారి జీవన విధానం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేనావత్ బాలు నాయక్ అని అన్నారు. ఎలాంటి చిన్న సమస్యనైనా, ఏ గ్రామం నుంచి వచ్చిన తాను ఉన్నానంటూ సమస్య తీర్చే వరకు ముందుండి నడిపించే నాయకుడు, జనం మెచ్చిన నాయకుడు బాలునాయక్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోరటి సాయిలు, కూన వెంకటయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పోషకాహారం అందించాలి

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారికి 'పోషకామారం అందించాలని సీడీపీవో మమత అన్నారు. బుధవారం స్థానిక అలగడవ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. పౌష్టికాహార, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ మణెమ్మ, ఆయా ప్రద్యుమా, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల :మండలంలోని ఆరెగూడెం, ఉరుమడ్ల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సీడీపీఓ డి.లావణ్య సూపర్‌వైజర్ ఎన్ సునీత వేర్వేరుగా ఆయా కార్యక్రమాల్లో వారు చిన్నారులకు, బాలింతలకు, గర్భవతులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఈసం వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నర్సింగరావు, మాధవి, స్వరాజ్యం, రిబిక, అంజమ్మ, ధనమ్మ, లలిత, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, అంగన్వాడీలు ఎం నవనీత, ఆశ




కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర :మండలంలోని ఉట్లపల్లి గ్రామములో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలలో భాగంగా బుధవారం సూపర్ వైజర్ వైజర్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ ఆరోగ్య పోషణ దినము నిర్వహించారు. గ్రామములో గర్భిణిలు, బాలింతలు, పిల్లల తల్లులకు, పోషకాహారం, బాల్యాభివృద్ధి, పరిశుభ్రుతపై అవగహన కల్పించారు. సిజనల్ వ్యాధిలపైన పరిశుభ్రత పాటించాలని దోమతెరలు వాడాలని అందరికీ అవగహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకాయమ్మ, స్కూల్ హెడ్ మాస్టర్ బిక్షపతి, విజయలక్షి,త్రివేది, ఆశావర్కర్ లక్ష్మమ్మ దితరులు పాల్గొన్నారు.

మూసీకి పోటెత్తిన వరద 7 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

నవతెలంగాణ-కేతపల్లి

ఎగువ న కురుస్తున్న భారీ వర్షాలకు మూసి ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టులో కి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో బుధవారం నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు 7 గేట్లు 2,3,4,5,6,7,8 క్రస్ట్ గేట్లను ఒక్కో గేటు 4 అడుగుల ఎత్తు మేర ఎత్తి దిగువకు 17,430 క్యూసెక్కుల వరద నీటని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 12,396 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని అధికారులు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుతం 642 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.46 టీఎంసీలుగా ప్రస్తుతం 3.74 టీఎంసీలు నీరు నిలువ ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో పరిస్థితిని



ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజనీర్లు డి ఈ చంద్రశేఖర్, ఏఈ లు ఉదయ్ కమార్, మమతలు చెప్పారు. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున మూసి పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

కేజీబీవీని సందర్శించిన ఎమ్మెల్యే సామేలు



- పాఠశాలను కల్వర్టు నిర్మాణం పరిశీలన

నవతెలంగాణ-అర్వపల్లి

గత మూడు నాలుగు రోజుల నుండి కురిసిన వర్షాల మూలంగా మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ నీరు చేరడంతో కేజీబీవీ పాఠశాల లోని విద్యార్థులను అధికారులు ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు కేజీబీవీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల చుట్టూ చేరిన నీరు చూసి విద్యార్థులను ఏ విధంగా ఉంటున్నారని గతంలో వర్షాలు వచ్చినప్పుడు పాఠశాల చుట్టూ నీరు ఏ విధంగా బయటికి వెళ్ళలేదని ఒకేసారి నీరు ఇంత ఆగిపోవడానికి గల కారణం ఏమిటని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఎస్ ఓ పిలిచి విద్యార్థులపై ఆరా తీశారు. సురక్షితంగా ఇంటికి పంపించారా లేదా అన్నారు. అనంతరం ఆయన కల్వర్టులను పరిశీలించారు. ఆర్డీవో కు ఫోన్ చేసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి తగిన ఏర్పాట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ జె శ్రీనివాసులు పి ఆర్ డి ఈ బాబురావు,, ఎంపీడీవో పవన్ కుమార్, విద్యుత్ఏ ఈ శ్రీకాంత్ ఎంఈఓ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి పెళ్లి మధుకర్ రెడ్డి భైరబోయిన మహారాజు సైదులు కృష్ణమూర్తితదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలని వినతి

నవతెలంగాణ-మునగాల

భారీ వర్షాలతో నీటి మునిగిన పంటలు నష్టపరిహారం అందించాలని కోరుతూ రైతులు బుధవారం తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇటీవల కురిసిపి వర్షాలకు చెరువులు కుంటలు నిండి వరిపంటలు నీటి మునిగిన రైతులు నష్ట పోయారని తెలిపారు. ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టారని చెప్పారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సామాజిక్ కార్యకర్త గంధం సైదులు పలువురు రైతులు ఉన్నారు.

పులిచింతల ప్రాజెక్టులో మొసలి పిల్ల ప్రత్యక్షం

నవతెలంగాణ-చింతలపాలెం

పులిచింతల ప్రాజెక్టులో మొసలి పిల్ల ప్రత్యక్షమైంది. మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు సరదాగా చేపల వేటకు వెళ్లగా, చేపల కోసమని వేసిన వలలో మొసలి పిల్ల ప్రత్యక్షం కావడతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. కొద్ది సేపటికి తేరుకున్న వారు మొసలి పిల్లను వల నుండి తప్పించి వారి వద్ద ఉన్న బకెట్‌లో కొంచెం సేపు ఉంచి, తర్వాత ప్రాజెక్టులో వదిలేశారు. అంతేకాకుండా పులిచింతల ప్రాజెక్టు వైపు పొలాల్లో మొసళ్ళు, వాటి పిల్లలు కనిపిస్తున్నాయని కొందరు రైతులు తెలుపుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బారివరద పోటేత్తడంతో మొసల్లు, వాటి పిల్లలు ప్రాజెక్టు బాక్‌వాటర్‌లో కొట్టుకొనివచ్చి ఉండవచ్చని భావిస్తున్నారు. పులిచింతల ప్రాజెక్టు వద్ద ఇంకా ఎక్కువ సంఖ్యలో మొసల్లు ఉండవచ్చని పర్యాటకులు నీటిలోకి దిగవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

వరదలకు పంటలు నీటమునిగి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేల చొప్పున నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో నీట మునిగి మేటవేసిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో చెరువు కట్టలు తెగి పంట భూములు నీట మునిగాయన్నారు. తదితర గ్రామాల పరిధిలో పంటలు నీట మునిగాయన్నారు. అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం ఎకరాలు అంటున్నారని, ఇంకా అనేక వందల ఎకరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. ఎకరానికి 30 వేల పెట్టుబడులు పెట్టి పంటలు వేశారన్నారు, గులకరాళ్ళతో మేటవేసిన పంట పొలాలు బాగు చేసుకోవాలంటే ఎకరానికి రూ.50వేల పైన ఖర్చవుతుదన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తెగిన చెరువు కట్టలను, రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అనంతు గోపయ్య రాఘవరెడ్డి గోపయ్య మామిడి వెంకన్న నారాయణరెడ్డి నిమ్మల రామస్వామి నూకల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగరాజును రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ గుర్రం లక్ష్మీనరసింహరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పన్నాల శ్రీనివాసరెడ్డి, నాగార్జునరెడ్డి, పురుగుల వెంకన్న రామచంద్రు, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఓగా గూడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా గూడ వెంకటేశ్వర్లు బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గతంలో ఆయన 2021 నుండి ఫిబ్రవరి 2024 వరకు సూర్యాపేట జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేశారు.2024 ఫిబ్రవరి నుండి ఆగస్టు వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పని చేస్తూ నల్గొండ జిల్లాకు బదిలీపై వచ్చి బాధ్యతలను చేపట్టారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం నల్గొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12:30 గంటలకు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 1:10 గంటలకు జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల జిఎం కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5:30 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

సీజనల్ వ్యాధుల పైన అవగాహన

నవతెలంగాణ-డిండి

మండ లంలోని గోనబోయినపల్లి గ్రామంలో బుధవారం సీజనల్ వ్యాధుల పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్లు రేణుక మా ట్లాడుతూ... పోషణ మాసం, పీఎం జన్ మన్,



ఆకుకూరలు, మొలకెత్తిన గింజ ధాన్యాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు ప్రతి ఒక్కరూ ఆహారంలో తీసుకొవాలని తెలిపారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ చెంచులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శైలి మాట్లాడుతూ వారికి పోషక విలువలు, ఆరోగ్యం గురించి, స్త్రీలలో రక్తహీనత రాకుండా నివారించడం కోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వారికి ఐరన్ టాబ్లెట్లు ఇస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమం లో వంట స్పెషల్ ఆఫీసర్ సాయిబాబ, మండల అధికారి డానియాల్, ఐటీడీఏ సిబ్బంది లింగయ్య, పూల్య, లక్ష్మయ్య, హెల్త్ సూపర్ వైజర్, అంగన్ వాడి టీచర్లు, పనిచేసే సెక్రెటరీలు, ఆశలు, చెంచు మహిళలు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లాకేంద్రంలోని మద ర్‌థెరిస్సా హైస్కూల్‌లో బుధవారం వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆ ధ్వ ర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా వికాస శిక్షణ నిపుణులు కట్ట వేణుగోపాలరావు, గుండ్లపల్లి రాజేష్ ఇంపాక్ట్ మోటివేషన్ వక్తలు విచ్చేసి వారి విలువైన సందేశాలను విద్యార్థులకి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అ ధ్యక్షులు జీడిగం లక్ష్మయ్య, జనరల్ సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ కొడితాల కరు ణాసాగర్, జిల్లా వి ద్యాసాగర్ బుస రమేష్, పద్మాల ప్రభాకర్, ఎడవల్లి



వినయ్, మదర్‌థెరిస్సా పాఠశాల కరస్పాండెంట్ సురేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- డీఎంహెచ్ఓ పాట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపాడు గ్రామంలో గల ప్రభుత్వ హాస్పటల్ ను బుధవారం డీఎంహెచ్ఓ పొట్ల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ. కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్వో గీతవాని డాక్టర్ సత్య నారాయణ, కార్తీక్,భార్గవి సి హెచ్ ఓ మోతీలాల్, హెచ్ ఈ ఓ వెంకన్న, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- కమిషనర్ బాలయ్య

నవతెలంగాణ-నకిరేకల్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య సూచించారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణలో మున్సిపల్ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డులలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బానోతు వెంకన్న, నాయకులు చెవుగోని సైదులు, మురారిశెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దాబాలపై పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ఎక్సైజ్ పోలీసులు బుధవారం, ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని రాజాపెట్, తుర్కపల్లి మండలలో పరిధిలో గల 2 దాబాలలో తనిఖీలు నిర్వహించి, కేసు నమోదు చేసినట్లు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దీపిక రెండు దాబాల పైన కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు.ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 2024 సంవత్సరంలో జనవరి నుండి ఆగస్టు వరకు మొత్తం 20 కేసులలో 54 లీటర్ల మద్యం నీ 32.5 లీటర్ల బీర్‌ను సీజ్ చేశామన్నారు. దీపిక తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐలు,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

అవసరమైనప్పుడు మాత్రమే రక్తదానం విలువ తెలుస్తుంది

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్



మనకు అవసరమైనప్పుడు మాత్రమే రక్తదానం విలువ తెలుస్తుందని, తనకు ఈ మధ్యనే అలాంటి సంఘటన ఒకటి ఎదురై రక్తదానం విలువ తెలిసిందని, రక్తం ఎవరో తయారు చేయాలని, దాతలు మాత్రమే రక్తదానం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మోత్కూరు టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.13 ఏండ్లుగా టీఎస్‌యూటీఎఫ్ రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.రక్తదానం చేసేందుకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తుంగతుర్తి సర్వతోముఖాభివృద్ధికి కృషితుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు .40 ఏళ్లుగా తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో ఎవరు చేయలేకపోయారని, తను ఎనిమిది నెలల్లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించి ప్రారంభించానని తెలిపారు.ఇటీవల వర్షాలకు నియోజకవర్గంలో 8 చెరువులు ,ఎనిమిది కుంటలు తెగిపోయాయని ,ఇద్దరు చనిపోయారన్నారు.అనేక పశు వులు, గొర్రెలు మృతి చెందాయని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయాయని తెలిపారు.రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 40 మంది దాతలు రక్తదానం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధ్యక్షురాలు గుర్రం కవిత, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.వెంకటాచారి ,మండల ప్రతినిధులు టి ఉప్పలయ్య, జై కరుణాకర్, దర్శనం వెంకన్న, టి నరేష్ ,ఏ సత్తయ్య, జె సుబ్రహ్మణ్య శర్మ, ఎస్ భాస్కరాచారి, డి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కే ప్రభాకర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, మండల అధ్యక్ష కార్యదర్శులు ఓ.సత్యనాథ్, ఉపాధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి, కోశాధికారి బి.రవి,ఎండి.అహ్మద్, పురపాలక ఉపాధ్యక్షుడు బి.వెంకటయ్య, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, సింగిల్‌విండో చైర్మెన్ పి.వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు, జొన్నల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా 159 చెరువులు

- అలుగు దుంకుతున్న 105 చెరువులు

నవతెలంగాణ-భువనగిరి

ఎడతెరిపి లేకుండా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండుకుండలా మారుతున్నాయి. జిల్లాలో 1147 చెరువులు ఉండగ 159 చెరువులు 100 శాతం నీటితో నిండాయి.అందులో 105 చెరువులు మిగులుజలాలతో అలుగులు దుంకుతున్నాయి. జిల్లాలో అతి భారీ వర్షం కురిసిన చెరువులకు, కుంటల కట్టలకు ఎలాంటి ప్రమాదాలు ఏర్పడలేదు.బస్వాపురం నృసింహరిజర్వాయర్‌లోకి వర్షపు నీరొచ్చి చేరింది. నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులు కుంటలు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో 17 మండలాలలో 1147 చెరువులు ఉన్నాయి. 431 చెరువులలో 25 శాతం, 239 చెరువులలోకి 25 పై నుండి 50 శాతం వరకు, 183 చెరువులలో 50 శాతం పై నుండి 75శాతం వరకు, 189 చెరువులలో 75 శాతం పై నుండి 100శాతం వరకు నీరు వచ్చి చేరింది. భువనగిరి చెరువులోకి శామీర్పేట చెరువు నుండి నీరు రావడానికి మున్సిపల్ అధికారులు కాల్వ మరమ్మతులు చేపట్టారు.జిల్లాలోని వలిగొండ, బొమ్మలరామారం, భువనగిరి మండలాలలో ఆకుకూరలు పండించే పంటలు ఎక్కువగా నష్టం చేకూరింది



పొంగి పొర్లుతున్న మూసీ

మూసీ కాలువ పరివాక ప్రాంతం మూసీ నీటితో పొంగి పొర్లుతున్నాయి. మూసీ ఇరువైపులా కలిపే అంతర్గత రహదారులకు రాకపోకలు బందయ్యాయి.బిడ్జిలన్ని లోతట్టుగా ఉండడంతో నీటి ప్రవాహంతో గుంతలు ఏర్పడ్డాయి. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్‌పోలీసులు, సివిల్ పోలీసులు కాపలాగా ఉండి రహదారిలో వాహనాలు, ప్రజలు వెళ్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.మూసీకి, బిక్కేరు వాగుకు ఇరువైపులా ఉన్న పంటలు నేలకొరిగాయి.

రోడ్లన్ని అతలాకుతం

వర్షం కారణంగా రాయగిరి - మోత్కూరు ప్రధానరహదారి, భువనగిరి- బొమ్మలరామారం రోడ్డు, భువనగిరి-నలగొండ రోడ్డు వలిగొండ- తొర్రూర్ రోడ్డు, యాదగిరిగుట్ట తుర్కపల్లి మీదుగా బొమ్మలరామారం రోడ్డు, ఆలేరు - కొలనుపాక రోడ్డు మోత్కూరు - తిరుమలగిరి రోడ్లు గుంతలు పడి అతలాకుతమయ్యాయి.ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఆర్ అండ్ బీ శాఖతో పాటు పంచాయతీరాజ్ అంతర్గత రోడ్లు మేజర్‌గా అతలాకుతం అయ్యాయి. వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ పలు గ్రామాలకు వర్షం కారణంగా బస్సులను తాత్కాలికంగా నిలిపివేసింది.

యాదగిరిగుట్టకు తగ్గిన భక్తుల రద్దీ

నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో యాదగిరిగుట్టకు భక్తుల రద్దీ తగ్గింది. యాత్రికుల రాకపై ఆధారపడి రోజువారి జీవనం గడుపుతున్న ఆటోరిక్షా, గుర్రపు టాంగా నిర్వాహకులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

కచలాపురం గ్రామస్తులను సన్మానించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మునుగోడు

గ్రామాల్లో గల్లికో బెల్ట్ షాప్ ఉండి మద్యానికి బానిసై మధ్యంతరంగా కుటుంబాలకు దూరమైతున్నారని మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను తొలగించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కచలాపురం గ్రామంలో బెల్ట్ షాపులు లేకుండా గ్రామస్తులు కృషి చేశారు. బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో గ్రామస్తులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకునేందుకు 10 లక్షల నిధులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కచలాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని నియోజవర్గంలోని ప్రతి గ్రామం బెల్ట్ షాపులు లేని గ్రామంగా గ్రామస్తులు కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , కచలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండకింది రామ్ రెడ్డి, మాజీ ఉప్పు సర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి , పండుగ రాజు, కంచెరకుంట్ల నర్సింహా రెడ్డి,ఏరుపుల శ్రీ లత, బోయపల్లి సునీత, పండుగ రాణి, కొండకింది గాయత్రి, జంగా యాదయ్య, పండుగ సాలయ్య,ఏరూపుల శ్రీనివాస్, కొండా కింది శ్రీనివాస్ రెడ్డి,గురిజి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యుత్ శాఖకు భారీ నష్టం

- సీఎండీ ముషారఫ్ ఫరూఖీ
- 2,127 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి
- 319 ట్రాన్స్ ఫార్మర్లు చెడిపోయాయి

నవతెలంగాణ-కోదాదరూరల్



భారీవర్షంకారణంగా రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలోని విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమయ్యింది. బుధవారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ కోదాడలో వరద ప్రభావంతో దెబ్బతిన్న రామాపురం, ఎంబీ గూడెం సబ్ స్టేషన్లను, ఇతర విద్యుత్ నెట్వర్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వివరాలు వెల్లడించారు. ఈదురు గాలుల ప్రభావంతో చెట్లు, కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో 15 33కేవీ పోల్స్, 1074 11కేవీ పోల్స్, 1038 ఎల్‌టి పోల్స్, 319 ట్రాన్స్ ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. దీనికి తోడు నాలుగు సబ్ స్టేషన్స్ వరద ముంపుకు గురయ్యాయి. ఇంతగా భారీ నష్టం జరిగినా, యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కోసం తమ సిబ్బంది, అధికారులు అహర్నిశలు కృషి చేసారని కొనియాడారు.ఈ పర్యటనలో సీఎండీ తో పాటు చీఫ్ ఇంజినీర్ రూరల్ జోన్, పి బిక్షపతి, సూపెరింటెండింగ్ ఇంజనీర్, ఫ్రాంక్లిన్, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మట్టి గణపతులతో.. పర్యావరణాన్ని కాపాడుదాం: డీఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట



మట్టి గణపతులనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందామని డీఎస్పీ రవి అన్నారు. బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. వివిధ రకాల రంగులతో ఏర్పాటు చేసిన విగ్రహాల వలన కాలుష్యం ఏర్పడి పెను ప్రమాదంగా మారుతుందని తెలిపారు.

దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోనే 14వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి వార్డులో తిరిగి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు. ఆకాల వర్షాలు వస్తున్నందున ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోలపూడి యోహాన్ ఆర్పి నలిని తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపునకు రూ.15 లక్షలు మంజూరు

- పంచాయతీరాజ్ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రోడ్ల పరిస్థితులపై ఆ శాఖ అధికారులతో బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు.రోడ్లకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించడానికి తన ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రూ.15 లక్షలు మంజూరు చేశారు. రేపటినుండి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 50.75 కిలోమీటర్ల 26 రోడ్లకు రూ.48 కోట్లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు.దళితవాడలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్ల ప్రపోజల్స్ పంపించామన్నారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న రోడ్ల నూతన నిర్మాణానికి రూ.63 కోట్లతో మరో ప్రపోజల్ ప్రభుత్వానికి పంపించామన్నారు.ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 49 రోడ్లకు గాను 48 కోట్లు ప్రపోజల్స్ పంపించామన్నారు.

రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా డా. మిర్యాల రమేష్‌కు అవార్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల అధ్యాపకుడు డ. మిరియాల రమేష్‌కు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును ప్రకటించింది. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పలు శాఖలో విశేషమైన సేవలు అందించిన రమేష్ కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించడం పట్ల అధికారులు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా, పరీక్షల నియంత్రణ అధికారిగా, హాస్టల్స్ డైరెక్టర్‌గా ప్రస్తుతం ఇంటర్నల్ క్వాలిటీ అస్సూరెన్సు సెల్ డైరెక్టర్‌గా డా రమేష్ వ్యవహరిస్తున్నారు.

రమేష్ విద్యాభ్యాసం ఇలా..

నల్లగొండ పట్టణ స్థానికుడైన రమేష్ ప్రాథమిక విద్యను నల్లగొండ నాగార్జునసాగర్‌లో అభ్యసించారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పీహెచ్‌డీ పూర్తి చేశారు. శ్రీ రామానంద తీర్థ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకునిగా, అనంతరం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో సహా ఆచార్యులుగా ఎంపికయ్యారు.

కృషికి దక్కిన ఫలితం..

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేకమైన పరిశోధన పత్రాలు సమర్పించి, కార్యాశాలలు, సెమినార్లు నిర్వహించారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో అధునాతన టెక్నాలజీ ద్వారా పరిశోధన, పారదర్శకమైన పరిపాలనకు విశేషమైన కృషి చేశారు. కరోనా విపత్కర కాలంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా సంవత్సరాన్ని గాడిలో పెడుతూ మిగతా విశ్వవిద్యాలయాలకు ప్రేరణగా నిలిచారు. తమ సహచరునికి అత్యంత విలువైన గుర్తింపు లభించడం పట్ల సహాధ్యాపకులు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, రమణారెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

వెంకన్న కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన సూర వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందారు. బుధవారం దశదిన సందర్భంగా మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మక్కెన అప్పారావు , దాం యాదయ్య , మోగదాల పెంటయ్య , వీరమల్ల గోపాల్ , సూర శంకర్ , సూర నరసింహ , సుక్క శ్రీశైలం , శంకర్ , నాంపల్లి కృష్ణ తదితరులున్నారు .

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-చండూరు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సెక్టార్ల సూపర్వైజర్లు సుజాత, యాదమ్మ అన్నారు. పోషణ మాసం సందర్భంగా బుధవారం ఐసీడీఎస్ మండలంలోని గుండ్రపల్లి సెక్టార్ గట్టుప్పల్ సెక్టార్లోని గొల్ల గూడెం గ్రామంలో పిల్లలు ఆరోగ్యం పోషకాహారం అనే అంశం పై వివరించారు. పోషక ఆహారంలో ఆకుకూరలు, గుడ్లు, పాలు,రాగులు, జొన్నలు ప్రతినిత్యం ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఏఎన్ఎం లు స్వాతి, అంగన్వాడి టీచర్స్ శిరీష, పుష్పలత , ఆశా వర్కర్లు ధనమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ వివాదంపై స్పీకర్‌కు వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించడం లేదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి ప్రోటోకాల్ పాటించడం అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కవంపల్లి సత్యనారాయణతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 30 వ తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశం భువనగిరిలో నిర్వహించగా, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు (మంత్రుల కోసం ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు) వెళ్తున్న నన్ను పోలీసులు వెళ్లకుండా నిలిపివేశారన్నారు. పోలీస్ అధికారులు ఎమ్మెల్యేల పట్ల ప్రోటోకాల్ పాటించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ప్రోటోకాల్ పాటించని పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతుకే జెండాగే కు దళిత సంఘాల, బీసీ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఆగస్టు 30వ తేదీ నుంచి ఈ విషయం జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చ జరిగిన విషయం విదితమే.పోలీస్ అధికారులు కావాలని అలా చేశారా .. లేక అనుకోకుండా చేశారా .. అని ప్రజలు చర్చించుకుంటున్నారు. దళిత బిడ్డను కావాలని అవహేళన చేశాయని, దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హత్య కేసులో నిర్దోషులుగా తీర్పు

నవతెలంగాణ-సూర్యాపేట

పదేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో పలువురిని నిర్దోషులుగా తీర్పు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ వారు న్యాయవాదికి సన్మానం చేశారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన సోమగాని ఉదయ్, చెరుకు రణదీర్, కైసర్, సాజిద్‌లపై మోపబడిన హత్య కేసులో ప్రముఖ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ కేసును వాదించడంతో జడ్జి వారిని నిర్దోషులుగా పేర్కొంటూ తీర్పు ఇచ్చారు. దీంతో బుధవారం స్థానిక జిల్లా కోర్టువద్ద నిర్దోషులు, వారి బంధువులు న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. న్యాయవాది ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు కేసుల విషయానికి సంబంధించి సహాయం చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కంచర్ల సతీష్ కుమార్, మానస్ హనుమాన్ సింగ్, బి సుజాత, రాజు, కొంపెల్లి హరీష్, నిర్దోషుల మిత్రులు, కుటుంబ సభ్యులు, చిలుక మర్రి శ్రీనివాసచారి, ఇంద్రాల గురుస్వామి, గోపగాని వెంకన్న, బాసాని రామదాస్, పాలకూరి సైదులు, కుంభం నాగయ్య, సిరికొండ నాగయ్య, కంచర్ల రామారావు, దాసరి శ్రీనివాస్, వర్దెల్లి క్రాంతి, నజీర్ బాయ్ పాల్గొన్నారు.

రేపు ప్రయివేట్ టీచర్స్‌కుసన్మాన సభ

టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె, నరసింహారావు

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 6న హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు పనిచేస్తున్న ప్రయివేటు టీచర్స్, లెక్చరర్లకు జరిగే గౌరవ సన్మాన సభకు అత్యధిక సంఖ్యలో ప్రయివేటు ఉపాధ్యాయులు హాజరై సన్మాన సభ విజయవంతం చేయాలని టిపిటిఎల్ఎఫ్ జిల్లా ఉన్నకన్వీనర్ జె, నరసింహ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి దిక్సూచిలా సమాజానికి పునాది రాయి లాగా కొవ్వొత్తిలా కరుగుతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అరకొర వేతనాలతో దుర్భర జీవితాన్ని ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులు గడుపుతున్నారని ప్రభుత్వాలు మారినా పట్టించుకునే నాధుడే లేడని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పెండింగ్ రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థినులకు ఆత్మరక్షణ పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వాసవి కపుల్స్ క్లబ్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థినులకు ఆత్మరక్షణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం కరాటే మాస్టర్లు అంజి, విజయ్ కుమార్ లతో విద్యార్థినులకు ఇబ్బందులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గుండా నరేందర్, కార్యదర్శి వీరవెల్లీ రఘునాథ్, సభ్యులు శ్రీకాకోళ్ల వెంకన్న, ఉపాధ్యాయులు అరుణ రాణి, రమాదేవి, రమణమ్మ పాల్గొన్నారు.

మట్టి గణనాథులను పూజించాలి

నవతెలంగాణ-దేవరకొండ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణనాథులను పూజించాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ సూచించారు. గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, కమీషనర్ భాస్కర్ రెడ్డి, డి.ఎస్.పి గిరిబాబు, ఆర్డిఓ శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, సీఐ నర్సింలు, ఏఈ రాజు ,కౌన్సిలర్లు గాజుల మురళి రైసు సైదులు,తదితరులు పాల్గొన్నారు.

నిఖితకు గోల్డ్ మెడల్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని కోతులాపురం గ్రామానికి చెందిన కురిమిద్దె నిఖితకు జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అగ్రికల్చర్ డిప్లొమాలో యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ గ్రేడ్ సాధించినందుకు నిఖితకు కేంద్రీయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు, విద్యాలయం 10 వ వార్షికోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్‌లోనీ ఆడిటోరియంలో అందజేశారు.ఈ కకార్యక్రమంలో కేంద్రీయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బీజేరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి,కమిషనర్ రఘునందన్‌రావు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన కురిమిద్దె నిఖిత చదువులో ముందుందన్నారు. రైతులకు సేవ చేయాలనే దృఢమైన సంకల్పం,పట్టుదల ఆమెలో ఉందని కొనియాడారు.నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన సమస్యలను తట్టుకొని చదువులో రాణించడం గర్వించదగ్గ విషయమన్నారు. అగ్రికల్చర్ విభాగంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.గోల్డ్‌మెడల్ సాధించిన కురిమిద్దె నిఖితకు తల్లిదండ్రులు కురిమిద్దె గోపాల్ మంగమ్మలు సంతోషం వ్యక్తం చేసారు.అంతరించిపోతున్న సాంప్రదాయ వ్యవసాయ విధానాలు,పద్ధతులు, విత్తనాలు,ప్రకృతికి మానవాళికి ఎంతోమేలన్నారు.

సీజ్ చేసిన మద్యం బాటిల్స్ ధ్వంసం

నవతెలంగాణ-చింతలపాలెం

ఎక్సైజ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో వివిధ కేసులలో సీజ్ చేసిన మద్యం బాటిల్స్ ధ్వంసం చేసినట్టు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వివిధ కేసులలో సీజ్ చేసిన 21 కేసుల మద్యం బాటిల్స్ ని ఎక్సైజ్ ఆఫీసర్స్ సమక్షంలో ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఎక్సైజ్ శాఖా సిబ్బంది ఉన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

వినాయక చవితి వినాయక నిమజ్జనం మిలాది నబి పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డీఓ శ్రీరాములు ,డీఎస్పీ గిరిబాబు సూచించారు. ఈనెల7న వినాయక చవితి పండగ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని కోరారు. ఆయా మండపాల నిర్వాహకులు కమిటీలు వేసుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, కమిషనర్ భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ ఏఈ రాజు, సీఐ నరసింహులు, ఎస్సై రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.